భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

**డా॥ కె. లక్ష్మణ్, MLA, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు**
**14.08.2018 నాడు హైదరాబాద్‌లో విడుదల చేసిన**

# ప్రకటన

స్వామి పరిపూర్ణనందపై రాష్ట్రప్రభుత్వం విధించిన నగర బహిష్కరణపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని బిజెపి రాష్ట్ర శాఖ స్వాగతిస్తుంది. హైకోర్టు తీర్పు టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది.

హిందువుల మనోభావాలు గాయపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్వామి పరిపూర్ణానందపై బహిష్కరణ వేటు వేసి గూండాగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. హిందూ సమాజం తీవ్రంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను, పోరాటాలు చేసింది. మతోన్మాద ఎంఐఎం పార్టీ ఆ పార్టీ అధినేతలు ఓవైసీ సోదరులను నిలువరించలేని ప్రభుత్వం స్వామి పరిపూర్ణానందపై బహిష్కరణ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై యావత్తు హిందూ సమాజం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్తారు. ఓవైసీ సోదరులు హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తమ ఉపన్యాసాలలో మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

హై కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. ఓటుబ్యాంకు రాజకీయాలకు టిఆర్ఎస్ పార్టీ ఇకనైనా స్వస్తి చెప్పాలి. స్వామి పరిపూర్ణనందపై రాష్ట్రప్రభుత్వం విధించిన నగర బహిష్కరణను ఉపసంహరించుకోవాలి. లేకపక్షంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి హెచ్చరిస్తున్నది

**కార్యాలయ కార్యదర్శి**

భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

## డా॥ కె. లక్ష్మన్, MLA, *బిజెపి రాష్ట్ర అధ్యక్షులు*

## 03.08.2018 నాడు హైదరాబాద్‌లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాహుల్ గాంధీ తెలంగాణలోని రెండు రోజుల పర్యటనలో భాగంగా మాట్లాడుతున్న విధానం పూర్తిగా అపరిపక్వత, నిరాశా నిస్పృహతో కూడుకున్నవి. అవినీతి బురదలో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీ శ్రీ నరేంద్ర మోడి గారికి బురదను అంటించి చేతులు దులుపుకోవాలనే ప్రయత్నం చేస్తున్నది. నాలుగు సంవత్సరాలుగా శ్రీ నరేంద్రమోడీ గారి ప్రభుత్వం చిన్న అవినీతి మచ్చలేకుండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. పారదర్శకత, జవాబుదారితనంతో అవినీతిరహిత పాలన అందిస్తోంది.

శ్రీ మోదీ ప్రభుత్వంలోని మంత్రులపై, ఇతరులపై చిన్నపాటి అవినీతి ఆరోపణలు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ సహించలేక పోతున్నది. పదేపదే రాఫెల్ గురించి మాట్లాడుతున్నారు. తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను మభ్యపెట్టాలనే ప్రయత్నం రాహుల్ గాంధీ చేస్తున్నారు. ప్రజలకు అన్ని విషయాలు అర్థం చేసుకుంటారు. పార్లమెంటులో రాఫెల్‌పై రాహుల్ గాంధీ మాట్లాడినప్పుడు రక్షణశాఖమంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ వాటి వివరాలు స్పష్టంగా చెప్పడం జరిగింది. వాస్తవాలను పక్కదారి పట్టించి బిజెపి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. పచ్చకామెర్ల వ్యక్తికి లోకమంతా పచ్చగానే ఉన్నట్లుగా, అవినీతి–కుంభకోణాలతో పరిపాలన సాగించిన కాంగ్రెస్ పార్టీకి బీజేపీపై నిందలు మోపాలనే ప్రయత్నం చేస్తున్నది

అవినీతిలేని శ్రీ నరేంద్రమోడీ గారి ప్రభుత్వాన్ని దేశ ప్రజలంతా కొనియాడుతున్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా రాహుల్ గాంధీ పర్యటించిన అన్ని ప్రాంతాల్లో బిజెపి ఘన విజయం సాధించింది. రాహుల్ గాంధీ నాయకత్వం చేపట్టాక రెండు రాష్ట్రాలకే పరిమితమైనది. రాహుల్ నాయకత్వ పటిమ ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఐదు రాష్ట్రాలలో అధికారంలో ఉంటే నేడు 20 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్నది.

అస్సాంలో ఎన్ఆర్‌సిపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరేంటో చెప్పలేకపోతున్నది. అస్సాంలో ఒకరకంగా, బెంగాల్లో మరోరకంగా; హైదరాబాదులో ఇంకోరకంగా ద్వంద్వ ప్రమాణాలు అవలంబిస్తున్నది. హైదరాబాదుతోపాటు తెలంగాణలో కూడా రోహింగ్యాలు, బర్మా నుండి అనేకమంది అక్రమ చొరబాటుదారుల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరేమిటో స్పష్టం చేయాలి. దేశంలో ఎక్కడ ఉగ్రవాద దాడులు జరిగినా, వాటి మూలాలు హైదరాబాద్‌తో సంబంధాలు ఉంటున్నాయి. హైదరాబాదులో అక్రమంగా నివాసముంటున్న చొరబాటుదారుల కాంగ్రెస్ పార్టీ వైఖరిని స్పష్టం చేయాలి.

త్రిపుల్ తలాక్ విషయంలో నిఖా హలాల విషయంలో ముస్లిం మహిళలకు జరుగుతున్న అన్యాయంపై రాహుల్ గాంధీ వైఖరి చెప్పాలి. రాహుల్ పర్యటనతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పగటి కలలు కంటున్నారు. వచ్చేవి కాంగ్రెస్ అని, అధికారంలోకి వస్తే అన్నీ ఉచితంగా ఇస్తామని చెప్తున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చేది లేదు; కానీ చచ్చేది మాత్రం ఖాయం. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎన్నికలలో కనీసం అభ్యర్థిని కూడా పోటీ పెట్టలేకపోయింది. వరంగల్–ఖమ్మం–నల్గొండకు సంబంధించి జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో కనీసం ఓట్లు కూడా రాలేదు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జరిగిన ఎన్నికలలో పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌గా ఉన్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి, కుంభకోణాలు, బంధుప్రీతి, వారసత్వ రాజకీయాలను రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించడానికి అనుమతి కోరడం కంటే ముందుగా కాంగ్రెస్ పార్టీ అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెప్పి నివాళులు అర్పించాలి. 1969లో ఉద్యమకారులను పిట్టలను కాల్చినట్టు కాల్చి 369 మందిని పొట్టన పెట్టుకున్నది. తెలంగాణ కావాలని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాంలో ఉద్యమంలో 1400 మంది బలిదానం చేసుకున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బిజెపి మద్దతుతో తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి తెలంగాణ ఏర్పడ్డది.

టిఆర్ఎస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర రావు గారికి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నిందలు వేయడం పరిపాటి అయింది. ఢిల్లీలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి కితాబులివ్వడం; హైదరాబాద్ వచ్చిన తర్వాత విమర్శలు చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. టిఆర్ఎస్ పార్టీ ద్వంద నీతికి అద్దం పడుతుంది. వారసత్వం కుటుంబ రాజకీయాల గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలన కంటే మా కుటుంబ పాలన భేషుగ్గా ఉందని తనకు తానే కితాబ్ ఇచ్చుకోవడంపట్ల తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్నది ఈ కుటుంబాల వారసత్వ రాజకీయాలకోసం కాదని ముఖ్యమంత్రి తెలుసుకొని మాట్లాడాలి. తెలంగాణ ఉద్యమంలో మాట్లాడుతూ ''నా పిల్లలు విదేశాల్లో ఉన్నారు, తెలంగాణ ఏర్పడితే కాపలా కుక్కల ఉంటానన్నారు; మొదటి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తానని

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆: 040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

చెప్పింది" వాస్తవం కాదా? దళిత ముఖ్యమంత్రి సంగతేమోగానీ దళితులను మోసం చేసింది. ఈరోజు తెలంగాణ ఎవరి పాలైంది అంటే ఆ నలుగురు కోసమే భావన తెలంగాణ ప్రజల్లో ఉంది. టిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకే గూటి పక్షులుగా మతోన్మాద ఎంఐఎం పార్టీని పక్కన పెట్టుకొని పరిపాలన సాగిస్తోంది. టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలంగాణలో బిజెపికి ప్రజలు పట్టం కట్టడం ఖాయం.

మాట తప్పిన రాష్ట్రప్రభుత్వం మార్పు కోసం బిజెపి నినాదంతో పల్లె పల్లెకు ఈనెల 17 నుంచి 26 వరకు విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తాం. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ముందుకు సాగుతాం. నరేంద్రమోడీ గారి ప్రభుత్వం 2019లో జరిగాల్సిన ఎన్నికలు ముందస్తుగా జరిగినా బిజెపి సిద్ధంగానే ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షాగారు దేశాభివృద్ధిని, ఎన్నికల వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని జెమిలి ఎన్నికలు నిర్వహించాలని లా కమిషన్ ఉత్తరం రాయడం జరిగింది. అభివృద్ధికి విఘాతం కలగకుండా దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగాలని బీజేపీ కోరుకుంటుంది. దేశ ప్రజలు కూడా జెమిలి ఎన్నికలను కోరుకుంటున్నారు.

కానీ ముందస్తు పేరుమీద ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఈ రాష్ట్రంలో ఎన్నికలకు ముందస్తుగా వెళ్లాలని ఆశిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. రాష్ట్ర ప్రజలు ముందస్తుగానే ఈ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్‌ని ఇంటికి పంపడం ఖాయం. మోడీ చరిష్మా; మోడీ విధానాలు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రభావం తెలంగాణ ప్రజలపై ఉంటుందని; రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని; మాకు పూర్తి విశ్వాసం ఉంది.

ముఖ్యమంత్రి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ విధమైన విన్యాసాలను చేస్తున్నారు. ముందస్తు అని పత్రికలకు లీక్ మిస్తున్నారు. అసలు విషయాలు చర్చకు రాకుండా దూరం చేసే ప్రయత్నం ఇదంతా వైఫల్యాలపై చర్చించకుండా పక్కదారి పట్టించడానికి ఈ విధమైన వ్యాఖ్యలు తప్ప ఇంకొకటి కాదు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ విషయం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండున్నర లక్షల రెండు గదుల గృహ నిర్మాణం తదితర విషయాలు మరిచిపోయే విధంగా చేస్తున్నాం అని అనుకుంటున్నారు కానీ ప్రజలు ఏ విషయాన్ని కూడా మర్చిపోరు అని గ్రహించాలి. నీళ్ళు-నిధులు-నియామకాలతో సహా ఏ విషయాన్ని ప్రజలు మరిచిపోలేదు.

కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు, ఎన్నో జాతీయ రహదారులు, రైల్వే లైన్లు రాష్ట్రానికి మంజూరయ్యాయి. 24 గంటలు విద్యుత్ రాష్ట్రంలో ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన సహాయం; రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, ఐఐటి విషయంలోగాని, ఎయిమ్స్ విషయం, ట్రైబల్ యూనివర్సిటీ తదితర అన్ని విషయాలపై టీఆర్ఎస్‌తోపాటు 10 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన పైన కూడా చర్చకు బిజెపి సిద్ధంగా ఉంది.

ప్రాంతీయ పార్టీలను ప్రజలు కుటుంబ పార్టీలు గానే గుర్తిస్తున్నాయి. వారు ప్రజా ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలను ప్రాముఖ్యత ఇస్తున్నారు. సబ్‌కా సాథ్- సబ్‌కా వికాస్ నినాదంతో దేశవ్యాప్తంగా బీజేపీ గెలుస్తూ వస్తున్నది. అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, మహిళ, యువ పార్లమెంట్ సభ్యులు ఉన్న పార్టీ బిజెపి.

రాహుల్ గాంధీ పేదవాళ్ల కళ్ళల్లో నీళ్ళు చూడలేకపోయారు. కానీ మోడీ ప్రభుత్వం పేద వాళ్ళ కళ్ళలో నీళ్లు తుడడానికి, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పటిష్టత; బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధత తదితర వర్గాల కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న వ్యక్తి. పేదవారికి కళ్ళలో కళ్ళు పెట్టి చూసే శక్తి ధైర్యం బిజెపికి మాత్రమే ఉంది. కాంగ్రెసు పార్టీకిగానీ, రాహుల్ గాంధీ కుటుంబానికి లేదు.

తెలంగాణ నాయీబ్రాహ్మణుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు, ఉన్నత విద్యావంతుడు శ్రీ సూర్యపల్లి శ్రీనివాస్ తోపాటు పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ సమక్షంలో బీజేపీలో చేరారు. బిసి కమీషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించి వెనకబడిన వర్గాల అభివృద్ధికి విశేష కృషి చేసిన శ్రీ నరేంద్ర మోదీ పట్ల ఆకర్షితులై ఎంతోమంది బీజేపీలో చేరుతున్నారు. ముందుముందు మరిన్ని చేరికలు ఉంటాయి.

ఈ విలేఖర్ల సమావేశంలో శాసనసభ్యులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ ఎన్.వి సుభాష్, మీడియా కమిటీ కన్వీనర్ శ్రీ వి సుధాకర్ శర్మ, రాష్ట్ర కార్యాలయ ఇంచార్జ్ దాసరి మల్లేశం, నాయిబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సూర్యపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యాలయ కార్యదర్శి**